
www.kalamjyothi.com

కలంజ్యోతి

రేపటి కోసం

మంగళవారం 07.01.2025

- అహ్మదాబాద్‌లో 1, బెంగళూరులో 2, చెన్నైలో 2, కలకత్తాలో పాజిటివ్ కేసులు
- విదేశీ ప్రయాణాలు లేని వారికి సోకిన వైరస్
- అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం
- ప్రత్యేక జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్రాలకు ఆదేశం
- భయాందోళనకు గురవుతున్న ప్రజలు
- అంత ప్రమాదమేమీ లేదంటున్న వైద్య నిపుణులు
- జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



దేశంలో 'హ్యూమన్ మెటాన్యుమో వైరస్' (హెచ్ఎంపీవీ) చాపకింద నీరులాగా వ్యాపిస్తున్నది. ఒకే రోజు ఏకంగా ఆరు కేసులు నమోదు కావడం దేశ వ్యాప్తంగా కలకలం రేపుతుంది. కర్నాటకలో రెండు కేసులు.. గుజరాత్, తమిళనాడు, కలకత్తాలో ఒక్కో కేసు నమోదైనట్లు ఐసీఎంఆర్ వెల్లడించింది. బెంగళూరులో 3, 8 నెలల వయసున్న ఇద్దరు చిన్నారులకు వైరస్ నిర్ధారణ కాగా.. అహ్మదాబాద్, కలకత్తా, తమిళనాడులో ఇదే వైరస్ లక్షణాలతో ఓ చిన్నారి చికిత్స పొందుతున్నది. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. చైనా మొదలైన హెచ్ఎంపీవీ వైరస్ హాంకాంగ్, జపాన్, మలేసియాలకు పాకగా.. తాజాగా మన దేశంలోకి ప్రవేశించింది. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. ఇదిలా ఉండగా.. వైరస్ కేసులు నమోదు కావడంతో కర్నాటక ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎవరికి వారు జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేసింది. బహిరంగ ప్రదేశాల్లో తప్పకుండా మాస్క్ ధరించాలని ఆదేశాలు జారీ చేసింది. వైరల్ లక్షణాలు కనిపిస్తే తప్పకుండా వైద్యులను సంప్రదించి టెస్టులు చేయించాలని సూచించింది. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదమని తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది.

– కలంజ్యోతి ప్రతినిధి :

# విజృంభిస్తున్న HMPV

2లో

## ఒకే రోజు ఆరు కేసులు నమోదు

## తెలంగాణకు కొత్త కనెక్టివిటీ

4లో

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

## అభివృద్ధి విషయంలో రాజకీయం చేయబోము

3లో

- హైదరాబాద్ అభివృద్ధికి ఎవరితోనైనా కలిసి పని చేస్తా
- ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తమ డిమాండ్ల సాధనకు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె సోమవారం 28వ రోజుకు చేరింది. తమ నిరసనలో భాగంగా వారు సిఎం చిత్రపటం తో సెల్ఫీ దిగి నిరసన వ్యక్తం చేశారు.

– కలంజ్యోతి, నిర్మల్



## సీఎం చిత్రంతో సెల్ఫీతో నిరసన

## అప్రమత్తమైన కేంద్రం

చైనాలో పెరిగిన హెచ్ఎంపీవీ కేసులతో పాటు ఇతర శ్వాసకోశ వైరస్లను పర్యవేక్షిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటికే ఆ వైరస్ వ్యాప్తితో దేశంలో తలెత్తే పరిస్థితులపై అంచనా వేసేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, ఇతర ఆరోగ్య సంస్థల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించింది. ముందస్తు చర్యల్లో భాగంగా ఇప్పటికే వివిధ చోట్ల ఆర్ఎస్వి, హెచ్ఎంపీవీ తదితర పరీక్షలు చేస్తున్నట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒకవేళ శ్వాసకోశ వ్యాధులు అనుకోకుండా పెరిగినా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వైరస్ ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది.

# విజృంభిస్తున్న HMPV



**కలంజ్యోతి ప్రతినిధి :**

దేశంలో 'హ్యూమన్ మెటాన్యూమో వైరస్' (హెచ్ఎంపీవీ) చాపకింద నీరులాగా వ్యాపిస్తున్నది. ఒకే రోజు ఏకంగా ఆరు కేసులు నమోదు కావడం దేశ వ్యాప్తంగా కలకలం రేపుతుంది. కర్నాటకలో రెండు కేసులు.. గుజరాత్, తమిళనాడు, కలకత్తాల్లో ఒక్కో కేసు నమోదైనట్లు ఐసీఎంఆర్ వెల్లడించింది. బెంగళూరులో 3, 8 నెలల వయసున్న ఇద్దరు చిన్నారులకు వైరస్ నిర్ధారణ కాగా.. అహ్మదాబాద్, కలకత్తా, తమిళనాడులో ఇదే వైరస్ లక్షణాలతో ఓ చిన్నారి చికిత్స పొందుతున్నది. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. చైనా మొదలైన హెచ్ఎంపీవీ వైరస్ హాంకాంగ్, జపాన్, మలేసియాలకు పాకగా.. తాజాగా మన దేశంలోకి ప్రవేశించింది. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. ఇదిలా ఉండగా.. వైరస్ కేసులు నమోదు కావడంతో కర్నాటక ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎవరికి వారు జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేసింది. బహిరంగ ప్రదేశాల్లో తప్పకుండా మాస్క్ ధరించాలని ఆదేశాలు జారీ చేసింది. వైరల్ లక్షణాలు కనిపిస్తే తప్పకుండా వైద్యులను సంప్రదించి టెస్టులు చేయించాలని సూచించింది. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదమని తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది.

**బెంగళూర్ లో రెండు కేసులు**

బెంగళూరులోని బాప్టిస్ట్ ఆస్పత్రిలో చేరిన బ్రోంకోప్ న్యూమోనియా వ్యాధి చరిత్ర కలిగిన ఓ 8నెలల ఆడ శిశువుకు హెచ్ఎంపీవీ నిర్ధారణ అయిందని ఆరోగ్య శాఖ పేర్కొంది. ఆ చిన్నారి డిశ్చార్జ్ అయినట్లు వెల్లడించింది. ఆమెతో పాటు మరో3నెలల చిన్నారిలో వైరస్ గుర్తించినట్లు తెలిపింది. ఈ చిన్నారి ప్రస్తుతం చికిత్స పొందుతున్నదని తెలిపింది. ఇక అహ్మదాబాద్లో వైరస్ సోకిన మరో చిన్నారికి ప్రస్తుతం చికిత్స అందుతోందని, ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడించింది. శ్వాస సంబంధిత వ్యాధులపై సాధారణ పర్యవేక్షణలో భాగంగా ఈ వైరస్ కేసులు గుర్తించినట్లు తెలిపింది.

**విదేశీ ప్రయాణాలు లేని వారికి సోకిన వైరస్**

హెచ్ఎంపీవీ వైరస్ చైనా కేంద్రంగా ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్నది. నమోదైన నాలుగు కేసుల్లోనూ విదేశీ ప్రయాణాలతో ఎటువంటి సంబంధం లేదు. మరి వారికి వైరస్ ఎలా సోకిందనేది ప్రశ్న తలెత్తుతున్నది. లేక ఎవరైన విదేశీ ప్రయాణాలు చేసిన వారు ఈ బాధిత కుటుంబ సభ్యులను కలిశారా? అని ఆరా తీస్తున్నారు. వైరస్ పుట్టుక చైనా వేదికగా జరగ్గా.. విజృంభణ కూడా ఇటీవలే ఆ దేశంలోనే ఉన్నది. కానీ, ఎటువంటి విదేశీ ప్రయాణాలు లేకుండా మన దేశంలోకి ఎలా ప్రవేశిందో తెలియక సతమతమవుతున్నారు.

**వైరస్ టెస్టుల కోసం ప్రత్యేక చర్యలు**

ముందు జాగ్రత్తగా, కేంద్రం హెచ్ఎంపీవీ టెస్టుల కోసం ప్రయోగశాల సామర్థ్యాన్ని పెంచింది. ఐసీఎంఆర్ ఏడాది పొడవునా హెచ్ఎంపీవీ ధోరణులను పర్యవేక్షిస్తుంది. ఇన్ఫ్లుఎంజా, అక్యూట్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్లతో పాటు ఇతర శ్వాసకోశ వ్యాధులను గుర్తించేలా ఐసీఎంఆర్, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ ద్వారా దేశవ్యాప్తంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను ట్రాక్ చేసేలా సంబంధిత శాఖలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

**వైరస్ వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

చైనాలో గుర్తించిన హ్యూమన్ మెటా న్యూమో వైరస్ (హెచ్ఎంపీవీ) వైరస్ వ్యాప్తి భారత్లో ఆందోళన కలిగిస్తోంది. అయితే ఈ వైరస్ వ్యాప్తిపై ఆందోళన చెందవద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులతో పాటు వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని వివరించారు. వైరస్ సోకిన వ్యక్తుల నోటి నుంచి వెలువడే తుంపర్లు, ఇతరులతో సన్నిహితంగా మెలగటం, కరచాలనం, స్పర్శ వంటి చర్యల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని పేర్కొంది. ఇక వైరస్ సోకిన 310 రోజుల్లోపు వ్యాధి లక్షణాలు బయటపడతాయని తెలిపారు. ఇప్పటి వరకు ఈ వ్యాధి సోకిన వారికి నిర్దిష్టమైన యాంటీ వైరల్ చికిత్స లేదని..వ్యాక్సిన్లు కూడా అభివృద్ధి చేయలేదని, ఆరోగ్య సంరక్షణ కోసం నొప్పి నివారణ మందులు, ఆక్సిజన్ థెరపీ చేపడుతున్నారు.



## తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలి
- తరచూ సబ్బు లేదా శానిటైజర్ తో చేతులు శుభ్రం చేసుకోవాలి
- భౌతిక దూరం పాటించాలి
- రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకోవాలి
- వీలైనంత వరకు ఇంట్లో ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి
- జలుబు, దగ్గు విపరీతంగా ఉంటే తప్పనిసరిగా డాక్టర్ ను సంప్రదించాలి
- ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నవారు వెంటనే వారికి షెడ్యూల్ ప్రకారం వ్యాక్సినేషన్ చేయించాలి.
- ఎవరైనా పిల్లలను ఎత్తుకునే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.
- పిల్లల పాల డబ్బాలు, ఆట బొమ్మలు, దుస్తులు, ఇతర వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.
- ముఖ్యంగా పిల్లలకు ఇమ్యునిటీ పవర్ ను పెంచే బ్రెస్ట్ ఫీడింగ్ కచ్చితంగా ఇవ్వాలి.

## అంత ప్రమాదమేమీ లేదంటున్న వైద్య నిపుణులు

ఇతర శ్వాసకోశ వైరస్ల మాదిరిగానే హెచ్ఎంపీవీ ఉంటుంది. సాధారణ జలుబు, ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయి. చిన్నారుల్లో, వృద్ధుల్లో ఈ ఇన్ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుంది" అని కేంద్ర ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ పేర్కొన్నారు. సీజనల్ శ్వాసకోశ సంబంధింత కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి, పడకలు, ఇతర వసతులతో భారత్లోని ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయని తెలిపారు. శీతాకాలంలో అవసరమైన జాగ్రత్తలు వహించడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కలంజ్యోతి 3
మంగళవారం 07.01.2025 Local News

# అభివృద్ధి విషయంలో రాజకీయం చేయబోము

## సీఎం రేవంత్‌రెడ్డి

- హైదరాబాద్ అభివృద్ధికి ఎవరితోనైనా కలిసి పని చేస్తా
- ఆరాంఘర్-జూపార్క్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి



**కలంజ్యోతి, హైదరాబాద్ :**

హైదరాబాద్ నగర అభివృద్ధిలో అందరినీ కలుపుకుని ముందుకు వెళతామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ క్రమంలో రాష్ట్ర రాజధాని అబివృద్ధి విషయంలో ఎవరితో కలిసి పనిచేయడానికైనా తాము సిద్ధమన్నారు. నగర అభివృద్ధికి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ పనులు పూర్తి చేసే బాధ్యత ఇక్కడి ప్రజా ప్రతినిధులదే అన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తామన్న సీఎం అభివృద్ధి విషయంలో కేంద్రాన్ని వదిలిపెట్టమన్నారు. ఇందులో భాగంగా ప్రధాని మోదీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు వెల్లడించారు. నూతనంగా నిర్మించిన ఆరాంఘర్‌జూపార్క్ ఫ్లైఓవర్‌ను సోమవారం ప్రారంభించిన సీఎం.. దానికి దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరుగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మోదీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు.ఎంఐఎం శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ తనకు చిన్నప్పటి స్నేహితుడన్న సీఎం..హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయని చెప్పారు. హైదరాబాద్ పురాతన నగరం కాదన్న సీఎం... ఒరిజినల్ సిటీ అన్నారు. మీరాలం ట్యాంక్ పై కేబుల్ బ్రిడ్జి నిర్మించి పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. త్వరలోనే గోషామహల్ లో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు సీఎం చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత నగరం అభివృద్ధి చెందుతుందన్నారు. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధాని కోరినట్లు వివరించారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని..ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లైఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడించారు.మనకు మనమే సాటి అని చెప్పుకోవడానికి ఇదొక్కటి చాలు అనితెలిపారు. హైదరాబాద్ నగర అభివృద్దే ప్రజా ప్రభుత్వ ధ్యేయమనీ మెట్రో రైలు,రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా పెట్టుకున్నామన్నారు. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉందనీ హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారని సీఎం వెల్లడించారు. గతంలో హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేదనీ నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ అద్భుత నగరంగా ఉండేదన్నారు. కానీ గత పాలకుల నిర్లక్ష్యంతో ఇప్పుడు చిన్న వర్షం వచ్చినా వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు.



# భవన నిర్మాణానికి శంకుస్థాపన

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఏలేటి

**కలంజ్యోతి, నిర్మల్ :**

జిల్లా కేంద్రంలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపల్ క్వార్టర్స్ నూతన భవన నిర్మాణానికి ఎంఎల్ఏ ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం భూమి పూజ చేసారు. రూ. 61 లక్షల నిధులతోఈ భవన నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, సత్య నారాయణ గౌడ్, మెడిసెమ్మ రాజు, సాధం అరవింద్, రాజు, నరేందర్, శంకర్ పతి, కమల్ నయన్, భూపతి రెడ్డి, భాస్కర్, రమేష్, జమాల్, విలాస్, చారి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# డీసీసీ అధ్యక్షుడితో ఆల్ఫోర్స్ అధినేత భేటీ

నిర్మల్ జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావుతో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

– కలంజ్యోతి, నిర్మల్



# అభివృద్ధి పనుల పరిశీలన

- రాజీవ్ గాంధీనగర్ లో పర్యటించిన కొలన్
- ప్రజా ప్రభుత్వంలో సమస్యలంటికీ పరిష్కారం

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీనగర్ లో సుమారు రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం విస్తరణ పనులను వేగవంతం, నాణ్యత లోపించకుండా చేపట్టాని ఆదేశించారు. ఈ క్రమంలో కొలన్ దృష్టికి స్థానికులు పలు సమస్యలను తీసుకువచ్చారు. రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వమని ప్రతి సమస్యను తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హన్మంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ క్రిష్ణా రెడ్డి, సాయి రాజ్, కొలన్ జీవన్ రెడ్డి, విష్ణు, కొలన్ బాల్ రెడ్డి, శరత్, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, జాప్యం వద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాలో 91.62 శాతం ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తయిందని తెలిపారు. మిగిలిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కెజిబివిలను సంబంధిత అధికారులంతా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ నివేదికలను అందజేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కలంజ్యోతి
General News మంగళవారం 07.01.2025



## తెలంగాణ అభివృద్ధిలో

# చర్లపల్లి కీలకం

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**కలంజ్యోతి, హైదరాబాద్ :**

వికసిత భారత్ సంకల్పంలో దేశంలో రైల్వేల అభివృద్ధి కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీ కూటమీ పాలనలో గత పదేళ్లుగా దేశంలో రైల్వేల పురోగతి వేగవంతంగా జరుగుతుందని స్పష్టం చేశారు. రైల్వేల మౌలికసవతుల ఆధునీకరణ,ప్రయాణికులకు ఆధునిక వసతులు, మారుమూల ప్రాంతాలకు అనుసంధానత,రైల్వేల ద్వారా ఉపాధి కల్పన, పరిశ్రమలకు ప్రోత్సాహం అనే అంశాలపై ముందుకెళ్తున్నట్లు వివరించారు. 2014లో భారతీయ రైల్వేలను ఆధునీకరించాలనే సంకల్పంతో పని ప్రారంభించామన్న ప్రధాని వందేభారత్ రైళ్ల సౌకర్యం, అమృత్ భారత్, నమో భారత్ రైళ్ల సౌకర్యం తో దేశానికి కొత్త గుర్తింపును తీసుకొస్తున్నామన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ దూర ప్రయాణాలు చేయాలన్న ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కేంద్రం పనిచేస్తున్నదన్నారు. సోమవారం రూ.430కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టర్మినల్‌తో పాటు జమ్మూకశ్మీర్, ఒడిశా రాష్ట్రాల్లో వివిధ రైల్వే ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ ద్వారా ప్రారంభించారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ నిర్మాణానికి కర్త, కర్మ, క్రియగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన దేశంలో రైల్వేల ఆవశ్యకత, పురోగతిని వివరించారు. కేంద్రంలోని తమ ప్రభుత్వం కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్న మోదీ.. మెట్రో నెట్‌వర్క్ వెయ్యి కిలోమీటర్లకు పైగా పరిధి విస్తరించిందని చెప్పారు. జమ్మూ కశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయని పేర్కొన్నారు. ముఖ్యంగా చర్లపల్లి టర్మినల్ ను ప్రారంభించే అవకాశం దక్కడ గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని సంతోషం వ్యక్తం చేశారు. దాంతో ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానత ద్వారా పారిశ్రామికాభివృద్ధికి బాటలు పడతాయని చెప్పారు. స్టేషన్లో అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రయాణికులకు, పరిశ్రమలకు ఈ చర్లపల్లి టర్మినల్ ఎంతో ఉపయుక్తమవుతుందన్నారు.

**త్వరలోనే బుల్లెట్ ట్రైన్ ..**

దేశంలో మొదటి బుల్లెట్ రైలు పరుగులు తీసే రోజు ఎంతో దూరంలో లేదని ప్రధాని మోదీ వెల్లడించారు. వందేభారత్ స్లీపర్ రైలు.. 180 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లడం చూసి చాలా సంతోషం కలిగిందన్న మోదీ ఇది కేవలం ప్రారంభం మాత్రమేనన్నారు. దేశ ప్రజలకు రైల్వేల ప్రయాణం ఓ గుర్తుండి పోయే మధురస్మృతిగా నిలిచిపోయేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా రైల్వేల కనెక్టివిటీని పెంచుతున్నట్లుప్రకటించారు. 2014వరకు దేశంలో 35శాతం రైల్వే లైన్ల విద్యుదీకరణ జరిగిందనీ నేడు వంద శాతం ఎలక్ట్రిఫికేషన్ పూర్తిచేసుకోబోతున్నామన్నారు.వీటితో పాటు రైల్వేల రీచ్ ను కూడా విస్తృతం చేస్తున్నామన్న ప్రధాని 30వేల కిలోమీటర్ల కంటే ఎక్కువ కొత్త రైళ్లు వేశామన్నారు. వేల సంఖ్యలో రైల్ ఓవర్ బ్రిడ్జ్,అండర్ బ్రిడ్జ్ లు నిర్మించినట్లు తెలిపారు. అలాగే డెడికేటెడ్ ఫ్రీట్ కారిడార్స్ నిర్మిస్తున్నామన్నారు. తద్వారా సామాన్య ట్రాక్ లపై ఒత్తిడి తగ్గి.. ప్రజల ప్రయాణ సమయం తగ్గేందుకు వీలుంటుందని మోదీ అభిప్రాయపడ్డారు. వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్, రైల్వే స్టేషన్ల పై సోలార్ ప్యానెళ్ల ద్వారా పునరుత్పాదక విద్యుదుత్పత్తి వంటి నిర్ణయాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు అవసరమైన.. ముడిసరుకులను..అవి అందుబాటులో ఉన్న ప్రాంతాల నుంచి చేరవేస్తున్నట్లు వివరించారు. దాంతో పారిశ్రామికీకరణకూ ప్రోత్సాహం అందుతుందన్నారు. 2014లో దేశంలో 74 విమానాశ్రయాలుంటే.. ఇప్పుడు ఆ సంఖ్య 150కు చేరిందనీ 2014లో నాలుగు నగరాల్లో మాత్రమే ఉన్న మెట్రో సేవలు నేడు 17 నగరాల్లో అందుబాటులోకి వచ్చాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నగరాలకు మెట్రో సేవలు విస్తరిస్తామని ప్రధాని చెప్పారు.




**తెలంగాణ చరిత్రలో సువర్ణ అధ్యాయం**
**– కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

రవాణా రంగానికి రైల్వే వ్యవస్థ జీవనాడి లాంటిదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అలాంటి రైల్వేవ్యవస్థ గత పదేళ్లలో పురోగతి వైపు దూసుకెళ్తుందన్నారు. చర్లపల్లి టెర్మినల్ అందుబాటులోకి రావడంతో ప్రయాణికులు హైదరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలకు సులభతరంగా వెళ్లడంతో పాటు వస్తు రవాణా విషయంలో దోహదపడుతుందన్నారు. అనేక రైళ్లు, ఎంఎంటీఎస్ రైళ్లు కూడా చర్లపల్లి నుంచి ఘట్ కేసర్ వెళ్తాయని చెప్పారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ఒక ట్రయల్ మాత్రమేనన్న కిషన్ రెడ్డి.. అసలు పండుగ ముందుందని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో పెద్దఎత్తున ఏకకాలంలో 1350 రైల్వేస్టేషన్లను అత్యాధునిక సౌకర్యాలతో కొత్త మోడల్ లో అభివృద్ధి చేసిందని చెప్పారు. ఇందులో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ను రూ.720 కోట్లతో, నాంపల్లి రైల్వేస్టేషన్ ను రూ.350 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. సికింద్రాబాద్,నాంపల్లి రైల్వేస్టేషన్ల ఆధునీకరణ పనులకు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ భూమిపూజ చేశారని చెప్పారు. శంషాబాద్ ఎయిర్ పోర్టును తలదన్నేలా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 40 రైల్వేస్టేషన్లను ఆధునీకరిస్తున్నామన్న కేంద్రమంత్రి... ఇన్నాళ్లు రైలు కూత వినపడని ప్రాంతాల్లో కూడా కేంద్ర ప్రభుత్వం కొత్త రైల్వేలైన్లు నిర్మించి డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు చేపట్టిందన్నారు. తెలంగాణలో డీజిల్‌తో నడిచే రైళ్లను దశలవారీగా నిలిపివేసి వందశాతం విద్యుదీకరణ వైపు పాలసీ మార్చి, రైల్వే మౌలిక సదుపాయాలను ఆధునీకరిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో రైల్వే ప్రమాదాలను నివారించేలా, మరింత భద్రతను కల్పించేలా కవచ్ అనే ఆటోమేటెడ్ రైలు రక్షణ వ్యవస్థను తీసుకువచ్చినట్లు కిషన్ రెడ్డి వివరించారు.మొదటి సారిగా తెలంగాణలో ట్రైన్ మార్గంలో కవచ్ సిస్టమ్ ను అమలు చేస్తామన్నారు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లేలా ఐదు వందే భారత్ రైళ్లను కేంద్రం కేటాయించిందన్నారు.

**కేంద్రం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుంది: సీఎం రేవంత్‌రెడ్డి**

చర్లపల్లి టెర్మినల్ ప్రారంభించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రానికి డ్రైపోర్టు ఇవ్వాలని, ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించాలని కోరారు.మెట్రో రైలు విస్తరణకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందని రేవంత్‌రెడ్డి తెలిపారు.





# కలంజ్యోతి



### ఆ కారెక్టర్ నా కెరీర్‌లోనే

## బెస్ట్ అవుతుంది

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించింది. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ క్రమంలో చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా అంజలి మీడియాతో ముచ్చటించారు. 'గేమ్ చేంజర్‌లో నా పాత్ర పేరు పార్వతి. మా అమ్మ పేరు కూడా పార్వతి. శంకర్ గారు కథ చెప్పినప్పుడు.. కారెక్టర్ పేరు చెప్పినప్పుడు మా అమ్మే గుర్తుకు వచ్చారు. ఆ విషయాన్ని ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చెబుదామని అప్పటి నుంచీ వెయిట్ చేస్తూనే వచ్చాను. ఈ కారెక్టర్ నా నుంచి చాలా డిమాండ్ చేసింది. నేను కూడా అదే స్థాయిలో నటించానని అనుకుంటున్నాను. శంకర్ గారు నా పెర్ఫార్మెన్స్‌ను చూసి చాలా చోట్ల మెచ్చుకున్నారు. ఇది నా కెరీర్‌లో ది బెస్ట్ చిత్రం, కారెక్టర్ అవుతుంది.

